వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జనవరి 29, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అమెరికాలో ఇమ్మిగ్రేషన్ రగడ.. డెమోక్రటిక్ నేత ఇల్హాన్ ఒమర్‌పై దాడి



మిన్నసొట్ట: అమెరికాలో ఇమ్మిగ్రేషన్ శాఖ చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న డెమోక్రటిక్ పార్టీ మహిళా నేత ఇల్హాన్ ఒమర్‌పై దాడి చేశారు. మిన్నసొట్టాలో ఓ మీటింగ్‌లో మాట్లాడుతున్న సమయంలో చట్టసభ ప్రతినిధి ఒమర్‌పై ఓ వ్యక్తి ద్రవాన్ని చల్లాడు. అయినా ఆ ప్రతినిధి వెనుకడుగు వేయకుండా తన స్వరాన్ని వినిపించారు. సొమాలియాలో పుట్టిన అమెరికా ప్రతినిధి అయిన ఇల్హాన్ చాన్నాళ్లుగా ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ ఏజెంట్ల చేతుల్లో ఇప్పటికే ఇద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో హోంల్యాండ్ సెక్యూర్టీ చీఫ్ రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



# విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం

**బారామతి రన్‌వే సమీపంలో కూలిన విమానం. అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి.**

**ల్యాండింగ్‌కు క్షణాల ముందు ఘోరం. అజిత్ పవార్ అకాల మరణం.**

**బారామతిలో విమాన ప్రమాదం. మంటల్లో చిక్కి పేలిన లియర్‌జెట్.**

**రన్‌వే కనిపించక 'గో అరౌండ్'. వెంటనే కూలిన విమానం**

బారామతి/ముంబై/న్యూఢిల్లీ: మహారాష్ట్రను తీవ్ర విషాదంలో ముంచిన ఘోర విమాన ప్రమాదం బుధవారం ఉదయం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత అజిత్ పవార్ (66) ప్రయాణిస్తున్న చిన్న విమానం బారామతి విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు క్షణాల ముందు కుప్పకూలింది. రన్‌వేకు సుమారు 100 అడుగుల దూరంలో నేలను ఢీకొట్టిన విమానం మంటల్లో చిక్కి పేలిపోయింది. ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు పైలట్ కెప్టెన్ సుమిత్ కపూర్, కో పైలట్ కెప్టెన్ శాంభవీ పాఠక్, వ్యక్తిగత భద్రతాధికారి విదీప్ జాదవ్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ ఎవ్వరినీ కాపాడలేకపోయాయి. పుణె జిల్లా బారామతిలో ల్యాండింగ్ సమయంలో రన్‌వే స్పష్టంగా కన్పించకపోవడంతో పైలట్లు 'గో అరౌండ్' ప్రక్రియను అనుసరించినట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది. రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే క్రమంలో విమానం అదుపు తప్పి రన్‌వే చివర భాగానికి

(మిగతా 2వ పేజీలో)

# కన్నెపల్లి నుంచి మేడారానికి వనదేవత

**తొలిరోజే జాతరలో జనసంద్రము... గద్దెలపై సారలమ్మ కొలువు.**

**జంపన్నవాగు దాటి వచ్చిన సారలమ్మ. లక్షల మంది భక్తుల హాజరు.**

**పూజారులు, మంత్రుల సమక్షంలో సారలమ్మ ఆహ్వానం.**

**సారలమ్మ రాకతో పరవశించిన భక్తజనం. జాతర మొదటి రోజే కిక్కిరిసిన మేడారం**



మేడారం : తెలంగాణ కుంభమేళా మేడారం వనజాతర బుధవారం భక్తజనంతో జనసంద్రంగా మారింది. జాతర తొలి రోజున సారలమ్మను గద్దెల ప్రాంగణానికి సంప్రదాయబద్ధంగా ఆహ్వానించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు కుటుంబసమేతంగా మేడారానికి తరలివచ్చారు. మేడారానికి మూడున్నర కిలోమీటర్ల దూరంలోని కన్నెపల్లిలో ఉన్న ఆలయంలో ఉదయం ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మహిళలు ఆలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు వేసి అమ్మవారిని ఘనంగా సాగనంపారు. మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ములుగు కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికార యంత్రాంగంతో కలిసి కన్నెపల్లికి చేరుకున్నారు. సాయంత్రం 7.40 గంటలకు సారలమ్మను ఆలయం నుంచి

(మిగతా 2వ పేజీలో)

## నేను ఇంకా బీఆర్ఎస్ సభ్యుడినే



**::: దానం నాగేందర్**

సస్పెన్షన్ లేదా బహిష్కరణపై ఎలాంటి ఉత్తర్వులూ లేవు

అనర్హత పిటిషన్ ఊహాగానాలపై ఆధారపడింది

వ్యక్తిగత భేటీలను పార్టీ మార్పుగా చూడలేరు

30న స్పీకర్ ముందు విచారణ

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా రాక, ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ప్రచారం



ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు

10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి

అమెరికా నుంచి తిరిగి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



## ప్రేమ పెళ్లి వద్దన్నందుకు తల్లిదండ్రులను చంపిన కూతురు.. మందలించారని మరోచోట ప్రేమ జంట ఆత్మహత్య

పెళ్లికి నిరాకరించారని కన్నవారికి విషపు ఇంజెక్షన్లు ఇచ్చి చంపిన నర్సు


పెద్దలు మందలించారనే మనస్తాపంతో ఒకే చీరతో ఉరివేసుకున్న ప్రేమికులు

హత్య కేసులో సీన్ మార్చే ప్రయత్నం చేసినా దొరికిపోయిన నిందితురాలు

అచ్చంపేట, యాచారంలో వరుస ఘటనలతో స్థానికులు దిగ్భ్రాంతి

## ఎక్సైజ్ శాఖలో 'మైక్రో బ్రూవరీస్' స్కామ్

**బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపణలు**



హైదరాబాద్: రాష్ట్ర ఎక్సైజ్ శాఖలో మైక్రో బ్రూవరీస్ కేటాయింపు ప్రక్రియలో అవినీతి చోటు చేసిందని బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు బుధవారం ఆరోపించారు. ఆయన వివరాల ప్రకారం, కొన్ని లైసెన్స్‌లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కేటాయించబడుతూ,

(మిగతా 2వ పేజీలో)



## పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి: కేటీఆర్

**ప్రతి ఎన్నికలో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**రెండేళ్ల పాలనతో రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్: హరీశ్‌రావు**

**బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన అరూరి రమేశ్**

హైదరాబాద్, జనవరి 28 :రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల సమస్యలపై ఏమాత్రం ధ్యాస లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్‌లో ప్రారంభమైన వింగ్స్ ఇండియా2026

**ఆవిష్కరణలు, వైమానిక విన్యాసాలతో సందర్శకులకు కనువిందు**





హైదరాబాద్ సిటీ, జనవరి 28 : భారత పౌర విమానయాన రంగానికి నూతన దిశను చూపే వింగ్స్ ఇండియా2026 ప్రదర్శన హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు బేగంపేట విమానాశ్రయం వేదికగా జరుగనున్న ఈ షోను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం ఉదయం ప్రారంభించారు. పౌరవిమానయాన శాఖతో కలిసి ఫిక్కీ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన ప్రదర్శనగా గుర్తింపు పొందిన వింగ్స్ ఇండియా షోలో ఈసారి 30కి పైగా విమానాలు, హెలికాప్టర్లు, ఎయిర్ క్రాఫ్ట్‌లను వివిధ దేశాల సంస్థలు ప్రదర్శిస్తున్నాయి. తొలి రోజే సందర్శకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మార్క్ జెఫ్రీస్ బృందం, భారత వైమానిక దళానికి చెందిన సూర్యకిరణ్

(మిగతా 2వ పేజీలో)

# విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం

ఎడమవైపు కూలినట్టు తెలిపింది. విమానం నేరుగా బండరాయిని ఢీకొట్టడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. పైలట్ నుంచి ఎలాంటి 'మే డే' కాల్ రాలేదని డీజీసీఏ స్పష్టం చేసింది. అజిత్ పవార్ మృతదేహాన్ని ఆయన కళ్లద్దాలు, చేతి గడియారం ఆధారంగా గుర్తించారు. మృతదేహాలను బారామతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలియగానే కుటుంబసభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఆస్పత్రి పరిసరాలు శోకసంద్రంగా మారాయి. ఈ ప్రమాదంతో మహారాష్ట్ర అంతటా విషాద ఛాయలు అలుముకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు సంతాప సందేశాలు పంపించారు. "మహారాష్ట్ర ఒక గొప్ప నేతను కోల్పోయింది" అంటూ రాజకీయ పార్టీలకు అతీతంగా నివాళులు అర్పించారు. అజిత్ పవార్ అంత్యక్రియలు గురువారం ఉదయం బారామతిలో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 30 వరకు మూడు రోజుల సంతాప దినాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ బారామతి చేరుకుని కుటుంబసభ్యులను ఓదార్చారు. "నమ్మశక్యం కాని విషాదం" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 66 ఏళ్ల అజిత్ పవార్ మృతితో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో పెద్ద లోటు ఏర్పడింది. అదే సమయంలో ఎన్సీపీ భవితవ్యంపై కూడా అనిశ్చితి నెలకొంది.



# హైదరాబాద్‌లో ప్రారంభమైన వింగ్స్ ఇండియా2026



బృందం చేసిన వైమానిక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వింగ్స్ ఇండియా2026లో కొత్త ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా మారాయి. బోయింగ్‌కు అనుబంధ సంస్థ అయిన విస్క్ అభివృద్ధి చేస్తున్న డ్రైవర్ లేని ఎయిర్ ట్యాక్సీ నమూనా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. నలుగురు ప్రయాణికులు ప్రయాణించేలా, పూర్తిగా స్వయంచాలక విధానంలో పనిచేసేలా దీన్ని రూపొందించారు. విద్యుత్తుతో నడిచే ఈ ఎయిర్ ట్యాక్సీ ప్రస్తుతం ప్రయోగ దశలో ఉందని, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇది భవిష్యత్ నగర రవాణా రూపురేఖలను మార్చగల సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు.

**ప్రపంచ విమానయాన కేంద్రంగా భారత్: ప్రధాని**

ప్రపంచ విమానయాన కేంద్రంగా భారత్ వేగంగా ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వింగ్స్ ఇండియా2026 ప్రారంభం సందర్భంగా విడుదల చేసిన వీడియో సందేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించిందని, గత దశాబ్దంలో ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. విమానాల తయారీ, పైలట్ శిక్షణ, అధునాతన ఎయిర్ మొబిలిటీ, విమానాల లీజింగ్ వంటి రంగాల్లో భారత్‌లో విస్తారమైన అవకాశాలున్నాయని ప్రధాని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత విమానయాన సంస్థలు 1500కు పైగా విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయని గుర్తు చేశారు. టైర్2, టైర్3 నగరాలను విమానాశ్రయాలతో అనుసంధానించడం ద్వారా సాధారణ పౌరుడికీ విమాన ప్రయాణం సులభమైందన్నారు. 2014లో 70 ఉన్న విమానాశ్రయాల సంఖ్య నేడు 160కి పైగా పెరిగిందని తెలిపారు.

# పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి: కేటీఆర్

విస్మరించిందని, అన్ని వర్గాలను మోసం చేస్తూ పాలనను గాలికొదిలేసిందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే ప్రతి ఎన్నికలోనూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బీజేపీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితిలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభలో బీఆర్ఎస్ పక్ష ఉపనేత హరీశ్‌రావు, నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలకే పరిమితమై పాలనను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. హామీలపై ప్రశ్నలు అడిగితే కేసుల పేరుతో బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. గత పదేళ్లలో తెలంగాణపై నామమాత్రపు అప్పులే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం, కాగ్, రిజర్వ్ బ్యాంక్ స్పష్టంగా చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపుతోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ప్రతి రూపాయిని సంక్షేమం, అభివృద్ధికే వినియోగించిందని, కానీ గత రెండేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.2.5 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్క పెద్ద అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని ఆరోపించారు. అరూరి రమేశ్ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, రానున్న రోజుల్లో అక్కడ మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ అన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు నమ్మకం, భద్రత రెండూ లేకుండా పోయాయని




విమర్శించారు. రైతుబంధు డబ్బులు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి, యూరియా కోసం రైతుల అవస్థలు, గురుకులాల్లో భయాందోళనల మధ్య చదువుకుంటున్న విద్యార్థులు, ఆసుపత్రుల్లో మందుల కొరత.. ఇలా ప్రతి రంగంలో రాష్ట్రం అస్తవ్యస్తమైందన్నారు. ఈ పరిస్థితులకు ముగింపు పలికేందుకు అందరం కలిసి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా రాక, ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ప్రచారం

**ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు**

**10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి**

**అమెరికా నుంచి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**



తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ నేతలు కూడా వస్తున్నారని ఆయన వెల్లడించారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని, ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన, ఈ నెలాఖరున స్వదేశానికి రానున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల కోసం ప్రచారం చేస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాలగూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటిస్తారు. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు 890 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.



# ఎక్సైజ్ శాఖలో 'మైక్రో బ్రూవరీస్' స్కామ్

కోట్లల్లో వసూలు జరిగినట్లు పేర్కొన్నారు. హరీశ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం, 25 మైక్రో బ్రూవరీలకు దరఖాస్తులు స్వీకరించగా, 110 దరఖాస్తులు వచ్చాయి. లాటరీ విధానాన్ని అనుసరించకుండా, 4 లైసెన్స్‌లు మంత్రికి, మిగిలిన 21 లైసెన్స్‌లు అధికారులతో సంబంధం ఉన్న వ్యక్తికి కేటాయించబడ్డాయని ఆయన ఆరోపించారు. ఒక్కో బ్రూవరీకి రూ.1.80 కోట్ల వసూలు జరగగా, వాటా ముఖ్యనేతకు రూ.కోటిన్నర, అధికారి సాయుధుడికి రూ.30 లక్షలు ఇవ్వబడ్డాయని హరీశ్‌రావు చెప్పారు. ఇక రాష్ట్రంలో లిక్కర్ సరఫరా కంపెనీలకు రూ.4,500 కోట్ల బకాయిలు చెల్లించబడని పరిస్థితి, కాంగ్రెస్ నేతల వాటాలు, పంపకాల్లో తేడాల కారణంగా ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వంగా బీరు కంపెనీలకు ఇచ్చే ప్రాధాన్యత రైతుల సంక్షేమానికి మించినట్లయిందని, పంటలకు నీళ్లు సరఫరా చేయకుండా, వ్యవసాయ ప్రాంతాలను ఎడారుగా మార్చడం జరుగుతున్నదని ఆరోపించారు.



# కన్నెపల్లి నుంచి మేడారానికి వనదేవత

బయటకు తీసుకొచ్చే వేళ శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ, కొమ్ముబూరలు ఊదుతూ అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. పూజారులు వెదురుబుట్టలో సారలమ్మను మోస్తూ భక్తుల మధ్యగా ముందుకు సాగారు. భక్తులు వరం పడుతూ, పొర్లుదండాలు పెడుతూ వనదేవతకు జేజేలు పలికారు. మూడంచెల భద్రత మధ్య పూజారులు సారలమ్మను మేడారానికి తీసుకొచ్చారు. మార్గమధ్యంలో జంపన్నవాగును దాటి సమ్మక్క గుడికి చేరుకున్నారు. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి దాటాక ముగ్గురు వనదేవతలను గద్దెలపై కొలువు దీర్చారు. ఈ దృశ్యాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు పోటీపడ్డారు.

**కట్టుదిట్టమైన భద్రత**

ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో 13 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. 42 సెక్టార్లలో 21 శాఖలకు చెందిన దాదాపు 40 వేల మంది సిబ్బంది జాతర విధుల్లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయం నుంచి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీ ద్వారా విధుల్లో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేశారు.

**వేల వాహనాలు.. లక్షల్లో భక్తులు**

జాతర తొలి రోజునే భక్తులు భారీగా తరలివచ్చారు. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి వందలాది బస్సులు చేరాయి. ప్రైవేటు వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలు నిండిపోయాయి. జంపన్నవాగు వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయ పరిసరాల్లో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.

# నేను ఇంకా బీఆర్ఎస్ సభ్యుడినే నాగేందర్

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తాను ఇప్పటికీ భారత రాష్ట్ర సమితి సభ్యుడిగానే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. పార్టీకి రాజీనామా చేసినట్టు, లేదా తనపై సస్పెన్షన్, బహిష్కరణ చర్యలు తీసుకున్నట్టు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. తనపై దాఖలైన అనర్హత పిటిషన్ పూర్తిగా అసత్య ఆరోపణలతో కూడినదని, మీడియా కథనాలు, ఊహాగానాల ఆధారంగా మాత్రమే అది తయారైనట్టు ఆయన పేర్కొన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన అనంతరం కాంగ్రెస్‌లోకి ఫిరాయించారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అదే అంశంపై భాజపా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూడా అనర్హత పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లపై ఈ నెల 30న శాసనసభాపతి విచారణ చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో దానం నాగేందర్ పలు అంశాలను వివరించారు. 2024 మార్చి 15న కాంగ్రెస్ నేతలతో జరిగిన భేటీని ఆధారంగా చేసుకొని తనపై అనర్హత పిటిషన్ దాఖలు చేయడం పూర్తిగా తప్పుదారి పట్టించే చర్య అని పేర్కొన్నారు. ఆ సమావేశం మర్యాదపూర్వకమైన వ్యక్తిగత భేటీ మాత్రమేనని, దాన్ని పార్టీ మార్పుగా లేదా సభ్యత్వం వదిలేసినట్టు భావించడం చట్టపరంగా నిలబడదని స్పష్టం చేశారు. పిటిషన్‌లో కీలకమైన వాస్తవాలు, సరైన ఆధారాలు, ధ్రువీకరణలు ఏవీ లేవని దానం తెలిపారు. మీడియా క్లిప్పింగులను మాత్రమే జతచేసి ఆరోపణలు చేయడం నిబంధనలకు విరుద్ధమని, అందువల్ల ఈ పిటిషన్‌ను ప్రాథమిక దశలోనే కొట్టివేయాల్సిన అవసరం ఉందన్నారు. తనపై మోపిన ఆరోపణలు శాసనసభ వెలుపల జరిగిన వ్యక్తిగత చర్యలకు సంబంధించినవని, వాటికి సభలో తన విధులు లేదా ఓటింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని వివరించారు. పదో షెడ్యూల్ ప్రకారం చర్యలు శాసనసభలో జరిగే కార్యకలాపాలకే పరిమితమై ఉండాలని, వ్యక్తిగత జీవితానికి వర్తింపజేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యంపై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ఈ నెల 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ వివరణపై అభ్యంతరాలుంటే ఈ నెల 30లోపు అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఫిర్యాదుదారులను స్పీకర్ కార్యాలయం కోరింది. అదే రోజు ఉదయం కౌశిక్‌రెడ్డి, మధ్యాహ్నం మహేశ్వర్‌రెడ్డి ఫిర్యాదులపై సభాపతి విచారణ జరపనున్నారు.

# ప్రేమ పెళ్లి వద్దన్నందుకు తల్లిదండ్రులను చంపిన కూతురు..

## మందలించారని మరోచోట ప్రేమ జంట ఆత్మహత్య

**పెళ్లికి నిరాకరించారని కన్నవారికి విషపు ఇంజెక్షన్లు ఇచ్చి చంపిన నర్సు**

**పెద్దలు మందలించారనే మనస్తాపంతో ఒకే చీరతో ఉరివేసుకున్న ప్రేమికులు**

**వికారాబాద్ హత్య కేసులో సీన్ మార్చే ప్రయత్నం చేసినా దొరికిపోయిన నిందితురాలు**

**అచ్చంపేట, యాచారంలో వరుస ఘటనలతో స్థానికులు దిగ్భ్రాంతి**

ప్రేమ అనేది ఒక మనిషిని ఉన్నతుడిని చేయాలి.. కానీ నేటి తరం యువతలో అది ప్రాణాలు తీసేంత ఉన్మాదంగా, లేదా ప్రాణాలు తీసుకునేంత బలహీనతగా మారిపోతోంది. తెలంగాణలో తాజాగా వెలుగుచూసిన రెండు వేర్వేరు ఘటనలు చూస్తుంటే కన్నప్రేమ కంటే క్షణికావేశమే పెద్దదైపోయిందా అన్న అనుమానం కలుగుతోంది. వికారాబాద్ జిల్లాలో ఒక యువతి తన ఇన్‌స్టాగ్రామ్ ప్రియుడి కోసం ఏకంగా కన్నవారినే కడతేర్చగా, నాగర్‌కర్నూలులో మైనర్ జంట మరణమే శరణ్యమని తనువు చాలించింది. వికారాబాద్ జిల్లా యాచారంలో జరిగిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. నక్కల సురేఖ అనే యువతి నర్సింగ్ పూర్తి చేసి ఆసుపత్రిలో పనిచేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వేరే కులం యువకుడిని పెళ్లి చేసుకుంటానంటే తల్లిదండ్రులు ఒప్పుకోలేదన్న ఒకే ఒక్క కారణంతో వారిపై కక్ష పెంచుకుంది. తాను పని చేస్తున్న ఆసుపత్రి నుంచి అత్యవసర సమయంలో వాడే మత్తు ఇంజెక్షన్లను గుట్టుగా తెచ్చి, నడుము నొప్పి తగ్గుతుందంటూ మాయమాటలు చెప్పి కన్నతల్లిదండ్రులకు అధిక మోతాదులో ఇచ్చింది. ఆ ఇంజెక్షన్ల ధాటికి వారు కుప్పకూలిపోగా, ఏమీ తెలియనట్లు తన అన్నకు ఫోన్ చేసి వారు స్పృహ తప్పారని నాటకమాడింది. కానీ సంఘటనా స్థలంలో దొరికిన ఖాళీ సిరంజిలు ఆమె చేసిన ఘోరాన్ని పోలీసులకు పట్టించాయి. మరోవైపు నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలో మరో విషాదం చోటుచేసుకుంది. 16 ఏళ్ల ప్రశాంత్, సువర్ణ అనే మైనర్లు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి వ్యవహారం గమనించిన పెద్దలు వారిని మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఒకే చీరతో ఇద్దరూ ఫ్యాన్‌కు ఉరివేసుకుని విగతజీవులుగా మారారు. మరుసటి రోజు ఉదయం తలుపులు బద్దలు కొట్టి చూడగా వారిద్దరూ విగతజీవులుగా పడి ఉండటం చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ రెండు ఘటనలు కన్నవారికి తీరని కడుపుకోతను మిగల్చడమే కాకుండా, యువత తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలపై సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి.

## పాత గుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అనుబంధం ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి...స్వస్తివాచనం తో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు ఆలయ అర్చకులు...నేడు ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3వ తేదీ వరకు కొనసాగనున్నాయి...అలాగే ఈ నెల 30వ తేదీన ఎదుర్కోల్లు,31 వ తేదీన తిరుకల్యాణం,ఫిబ్రవరి 1వ తేదీన దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి...నేడు స్వస్తివాచనం తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకం తో ముగియనున్నాయి...





## గణేష్ నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలో పాల్గొన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 28( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని,ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, దేవుడి దీవెనలతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎంఎన్ రెడ్డి నగర్ ఫేస్ 1 కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎమ్ ఎన్ రెడ్డి నగర్ ఫేస్ -1 కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల శాశ్వత క్రమబద్ధీకరణ విషయం గురించి స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మీయొక్క కాలని వాసుల ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ గురించి రాష్ట్ర ప్రభుత్వానితో మాట్లాడి ఆ సమస్యను శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని స్థానిక ఎమ్ ఎన్ రెడ్డి నగర్ ఫేస్ 1 కాలనీ వాసులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేసిన మాజీ శాసనసభ్యులు కూన న శ్రీశైలం గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కాలనీవాసులు నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు ప్రాంగణాన్ని ముఖ్యఅతిథిగా హాజరై కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రెటరీ శంకర్ సభ్యులు శ్రీకాంత్, హరిబాబు, రమణ, రమేష్ మరియు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల్లో నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు ఆదేశించారు. బుధవారం భువనగిరి, ఆలేరు,యాదగిరిగుట్ట మోత్కూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్‌డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని భువనగిరి, ఆలేరు యాదగిరిగుట్ట,పోచంపల్లి, మోత్కూర్, చౌటుప్పల్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు.అన్ని పత్రాలు సమగ్రంగా ఉన్నప్పుడే నామినేషన్‌ను స్వీకరించాలని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలులో అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, అవసరమైన సూచనలు ముందుగానే అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్ర పరిసరాల్లో గుంపులు ఏర్పడకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## అడ్డగోలు రాతలొద్దు.. కేసుల్లో చిక్కొద్దు!

హైదరాబాద్: చేతిలో సెల్‌ఫోన్.. అపరిమితమైన డేటా ఉంటే చాలు. సామాజిక మాధ్యమాల వేదికలపై ఇష్టమొచ్చిన రాతలు రాస్తున్నారు. భావస్వేచ్ఛ పేరుతో నాఇష్టమంటూ వాదిస్తున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్లుగా అవతారమెత్తి నిషేధిత యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. లక్కీడ్రా పేరుతో ప్రచారం చేస్తూ అమాయకులను మోసగిస్తున్నారు. తక్కువ ధరకే కార్లు.. విల్లాలు.. స్థలాలు సొంతం చేసుకోవచ్చంటూ వీడియోలు రూపొందించిన 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తప్పొప్పుల విచక్షణ మరచి ఇష్టానుసారం సామాజిక మాధ్యమాల్లో వీడియోలు, పోస్టులు పెట్టవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వదంతులు వ్యాప్తిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నగర కొత్వాల్ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. వాట్సప్ గ్రూపులు, ఫేస్‌బుక్‌ల్లో వదంతులను నమ్మొద్దని, వీటిపై డయల్-100కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని కోరారు.

**అంతా మా ఇష్టం.. :** ఓ యూట్యూబర్ అగ్నిప్రమాదంలో చిక్కుకుని మరణించిన వ్యక్తిపై ప్రతికూల వీడియో చయటం, కొందరు వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేయటం గొడవకు దారితీసింది. పోలీసులు యూట్యూబర్‌ను అరెస్ట్ చేశారు. ఇటీవల నగర శివారులో జరిగిన సభలో రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయటంపై కొందరు అతిగా స్పందించారు. ఇది ఇరువర్గాల మధ్య గొడవకు దారితీసే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తెలుగు నాట సంచలనం రేకెత్తించిన ఐ బొమ్మ నిర్వాహకుడు రవి అరెస్ట్‌పై కొందరు సామాజిక మాధ్యమాల వేదికలపై పరిధిదాటి సినీ ప్రముఖులు, పోలీసు అధికారులను దారుణంగా ట్రోల్ చేశారు. పోలీసులు కొందరిపై కేసులు నమోదు చేశారు.

**విదేశాల్లో ఉంటూ..**

కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు సామాజిక మాధ్యమాల్లో మరింత గుర్తింపు పొందేందుకు విదేశాల్లో ఉంటూ వీడియోలు రూపొందిస్తున్నారు. పాతబస్తీ, నగర శివార్లలో కొందరు యూట్యూబ్ నిర్వాహకులకు విదేశాల్లో ఉన్న కొందరు ఆర్థిక సాయం చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. స్థానికంగా చోటు చేసుకునే ఘటనలు రెచ్చగొట్టేలా వీడియోలు రూపొందించాలని అట్నుంచి సూచనలు అందుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే పండుగలు, ఎన్నికల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.



## రాజ్‌నగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి

### :- కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్‌లోని రాజ్‌నగర్‌కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్‌నగర్ కాలనీలో రూ.42 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రజితాపరమేశ్వర్‌రెడ్డి దృష్టికి స్థానిక సమస్యలను తెచ్చారు. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీంతో పాటు వర్షం పడితే రోడ్లన్నీ కూడా వరదతో నిండిపోతున్నాయని కార్పొరేటర్‌కు వివరించారు. డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య పరిష్కారానికి సకాలంలోనే పనులను చేపట్టనున్నట్టుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నిల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ, దుబ్బ నర్సింహ రెడ్డి ,కలూరి వేణు,అయోధ్య,సల్లా ప్రభాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి,దేవిడ్ ,కిషోర్,కేశవ రావు,పవన్,బాలు,నాగరాజు,రాజ్ కుమార్,చంద్రం ప్రశాంత్, చారి, శ్రీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడీషియరీ వ్యవస్థలో బీసీలకు తీవ్ర అన్యాయం

**రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో**
**బీసీ అద్వకేట్లను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్**



హైదరాబాద్: జనవరి 28 (వాయిస్ టూ డే): ఈనెల 30వ తేదీన జరిగే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బీసీ అద్వకేట్ లు అందరూ ఐక్యత చాటుతూ బీసీ అద్వకేట్లను బార్ కౌన్సిలింగ్ మెంబర్లుగా మరియు బీసీ చైర్మన్‌ను గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి,మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ కోరారు. జ్యుడీషియరీ వ్యవస్థలో బీసీ,ఎస్సీ ,ఎస్టీ లకు చాలా అన్యాయం జరుగుతుందని, ఈ జ్యూడిషరీ వ్యవస్థలో మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు. జ్యుడిషిరీ వ్యవస్థలో దేశవ్యాప్తంగా బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ నుంచి మార్పు రావాలని, తద్వారా దేశవ్యాప్తంగా బీసీలు జడ్జిలుగా ఉన్నత పదవులను పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పార్టీలకు లొంగకుండా బార్ కౌన్సిల్ మెంబర్ లుగా బీసీ అద్వకేట్లనులను గెలిపించాలని కోరారు.



## సత్యనారాయణ స్వామి దేవాలయంలో భారత్ మాతా పూజ

హైదరాబాద్;జనవరి 28;( వాయిస్ టూ డే): రామంతాపూర్ ఇందిరానగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో సత్యనారాయణ ఆర్.ఎస్.ఎస్ శాఖ ఆధ్వర్యంలో భారత్ మాతా పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. మహిళలు మహా హారతి నిర్వహించి కార్యక్రమానికి శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాది రమేష్, శ్రీనివాస్ దర్బా, పురుషోత్తం హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ దేశభక్తి, సాంస్కృతిక విలువలు యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, సంజయ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, భావని ప్రసాద్, హరి ప్రసాద్, నాగన్న, జగన్, దేవానంద్, దాము, సంతోష్ గుప్తా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ నాయక్ నగర్‌లోని శ్రీ పెద్దమ్మ - పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

కత్బుల్లాపూర్ జనవరి 28( వాయిస్ టుడే): పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ 130 - సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ - పోచమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పెద్దమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రజలందరిపై ఉండాలనీ, అమ్మవారికి కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి. శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి,పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటికె శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

### - బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ డిమాండ్

హైదరాబాద్ : జనవరి 28;( వాయిస్ టూ డే): బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వెంటనే విరమించి, జనాభా దామాషా ప్రకారం కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు నిధులు కేటాయించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి అన్నారు.

బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో, ప్రొఫెసర్ భాగయ్య అధ్యక్షతన కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు తగిన నిధుల కేటాయింపులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుంద్ర కుమారస్వామి హాజరై ప్రసంగించారు. జనవరి 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ నేడు మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పటికీ బడుగు వర్గాల జీవితాలు ఇప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతల నుంచి నిజమైన విముక్తి పొందలేదని, ఇది ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తోందని అన్నారు.



భారతదేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలు దేశ నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని, దేశ రథచక్రాలను నడిపింది కూడా బీసీలేనని, దేశానికి వెన్నెముకలాగా నిలిచింది బీసీలేనని తెలిపారు. అయినప్పటికీ దశాబ్దాలుగా అణచివేత, దోపిడీకి గురవుతుండటం తీవ్రమైన అన్యాయమని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోందని, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెరగలేదని, బీసీ రిజర్వేషన్లకు సరైన చట్టపరమైన రక్షణ లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అందుకే బీసీలకు కనీసం 50 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాల్సిన అవసరం ఉందని, బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి శాశ్వత రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మెజారిటీ ప్రజలకు న్యాయం జరగని ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలవదని దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులు కేపీ మురళీ కృష్ణ, రాష్ట్ర రజక సంఘం జాయింట్ సెక్రటరీ దూదిగామ లింగం, బీసీఏ ఫౌండర్ ఌ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ భాగయ్యలతో పాటు వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం 29 జనవరి 2026



## సేవాతరుణి ఆధ్వర్యంలో ఆల్పాహార వితరణ

తొర్రూరు, జనవరి 28 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన బుధవారం తొర్రూరు బస్టాండ్ లో మేడారం వెళ్లే భక్తులకు మరియు ఆర్టీసీ సిబ్బందికి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు.లయన్ వేముల మంజుల –మల్లికార్జున్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆల్పహార వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి,రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్, రీజియన్ సెక్రటరీ లయన్ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ ఉమా రెడ్డి, లయన్ సబిత, ఆర్టీసీ స్టాఫ్ సురేష్, మల్లికార్జున్, రజిత తదితరులు పాల్గొన్నారు.



## భుక్య రెడ్డి తండాలో ప్రజా పాలన..
## గడపగడపకు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ నరేష్ నాయక్



కోనరావుపేట 27 జనవరి, వాయిస్ టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా, గ్రామాభివృద్ధే లక్ష్యంగా.అది ప్రజలు నాపై ఉంచిన బాధ్యత ఈ సందర్భంగా "జై సేవాలాల్ భుక్య రెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, గ్రామాభివృద్ధే నా ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నాను. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ 'గడపగడపకు సర్పంచ్' కార్యక్రమాన్ని ప్రారంభించాను. ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలు కూడా నా దృష్టికి వస్తున్నాయి. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి, ముఖ్యంగా చిట్టచివరి వ్యక్తికి కూడా అందాలన్నదే నా తపన. వచ్చే రోజుల్లో మన గ్రామాన్ని నియోజకవర్గంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను. ప్రజలందరూ నాకు సహకరించాలని, ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను సంప్రదించవచ్చని" ఆయన ధైర్యాన్ని నింపారు.



## హుజురాబాద్, జమ్మికుంటలో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

జమ్మికుంట జనవరి 28 (వాయిస్ టుడే) : హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం రోజు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు.

**ముఖ్య పర్యవేక్షణ అంశాలు:** నామినేషన్ కేంద్రాలు: హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

**స్ట్రాంగ్ రూమ్‌లు ఌ కౌంటింగ్ కేంద్రాలు:** హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**భద్రతా సూచనలు:** ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ పర్యటనలో సిపితో పాటు ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**కల్పత సూపర్ బజార్,**
**పలు విభాగాల్లో భారీ అవినీతి జరిగింది**

**మాడ వీధుల అభివృద్ధి పేరుతో గతంలో గుడిసె వాసుల ఇబ్బంది**

**హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా కేటీఆర్?**

**అవినీతి అక్రమాలకు పాల్పడిన మీరు మాట్లాడటం సిగ్గుచేటు**

**ఎన్నటికైనా ఖమ్మం జైలు, చిప్పకూడు తప్పదు...**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, వాయిస్ టుడే: అభివృద్ధి చేయకపోవడమే కాకుండా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలపై వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న కల్పత సూపర్ బజార్ సహా పలు విభాగాల్లో భారీ అవినీతి జరిగిందని ఎమ్మెల్యే నాయిని ఆరోపించారు. కల్పత సూపర్ మార్కెట్ ద్వారా నెలకు సుమారు 1లక్ష 20వేల రూపాయల చొప్పున 24 నెలలు 28లక్షల 80వేల నిధులను భినామి పేర్లతో పనిచేయకున్నా చేసినట్టు దుర్వినియోగం చేసుకున్నారని,ఆ నిధులను దోచుకుని ప్రజలకు ఉపయోగపడే పనులకు ఖర్చు చేయలేదని మండిపడ్డారు. గత పాలకుల కనుసన్నల్లో అవినీతి జరిగిందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పని చేసే సిబ్బంది లేకపోయినా జీతాలు డ్రా చేశారని, పెట్రోల్ బిల్లులను డ్రైవర్ పేరిట సుమారు 9లక్షల 65,000 రూపాయలను,సభ్యత్వాల పేరిట కలిపి మొత్తంగా సుమారు 50లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారాన్ని తాను స్వయంగా పరిశీలించినప్పుడు అనేక అక్రమాలు బయటపడ్డాయని..సంబంధిత కమిటీలకు చట్టబద్ధత కూడా లేదని అన్నారు. ఈ అక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు భాగస్వాములుగా ఉన్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మాడ వీధుల అభివృద్ధి పేరుతో గతంలో గుడిసె వాసులను ఇబ్బంది పెట్టింది మీరు కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడితే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రభుత్వంలో మెప్పించి నిధులు వెంటనే మంజూరు చేసుకుని వచ్చి అభివృద్ధి చేస్తుంటే కులమతాలను రెచ్చగొట్టడం ఎందుకు అని,ఇంకా ఎన్ని రోజుకు కులాలు,మతాలు పేరుతో రాజకీయ పబ్బం గడుపుతావు అని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరపున హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎమ్మెల్యే నాయిని విసిరారు. గత పదేళ్లలో తీసుకొచ్చిన నిధులు,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులపై బహిరంగంగా చర్చిద్దామని అన్నారు. ఎన్‌జీఓస్ కాలనీకి చెందిన ఫంక్షన్ హాల్ లో ఒక్కో ఫంక్షన్ కు ప్రస్తుతం ప్రజలకు రూ.20 వేలకే సౌకర్యం కల్పిస్తున్నామని,గత ప్రభుత్వంలో మీరు రూ.70 వేలు వసూలు చేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ మంచిపని పై వడ్డేపల్లి,ఎన్జీఓస్ కాలోని ప్రజలు ఈ రోజు హర్షం వ్యక్తంచేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు. వినయ్ భాస్కర్ అభివృద్ధి నిరోధకుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిన్ను ఓడించాలని కుటుంబ సభ్యులే సొంత ఖర్చు పెట్టి తిరిగిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని,నువ్వు ఎమ్మెల్యే గా ఉన్న హయాంలో ఒక్కరోజైనా జిల్లా అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించావా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడకుండా, క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ లేవు అని మాట్లాడిన నువ్వు అభివృద్ధి అనే మాటలు మాట్లాడితే సిగ్గుచేటు అని,ఒక్క అభివృద్ధి పని కూడా నియోజకవర్గానికి తీసుకురాలేదు అని ఎమ్మెల్యే ఎద్దేవాచేశారు. భద్రకాళి ఆలయ టెండర్ ఇంకా పూర్తికాలేదని,అయినా అవినీతి జరిగిందంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఖబ్జా చేస్తే అధికారులు వెళ్లి కూల్చుతుంటే దళితుడని,అన్యాయం చేస్తున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 26 డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు డిపాజిట్లు కాపాడుకోవడానికే పరిమితమవుతాయని వ్యాఖ్యానించారు. అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని,ఇవి సంఘ వ్యతిరేక చర్యలకంటే కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. రాజకీయంగా శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలనే తాపత్రయం లేదన్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే తన లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న చరిత్ర,ప్రజల పట్ల బాధ్యతను ఇతర పార్టీలతో పోల్చలేమని చెప్పారు. మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినా వెనకడుగు వేయబోమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీ రజాలీ,బ్లాక్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి,బంక సంపత్,అంబేద్కర్ రాజు,అనుబంధ సంఘాల చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ,రాజ్ కుమార్,శ్రవణ్,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
### – వివిధ వార్డుల్లో నామినేషన్లు దాఖలు

హుజురాబాద్ జనవరి 28 (వాయిస్ టుడే): హుజురాబాద్ పురపాలక సంఘ పరిధిలోని మొత్తం 30 వార్డులకు సంబంధించి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రారంభమైందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ తెలిపారు. బుధవారం రోజు మొత్తం 15 నామినేషన్లు దాఖలయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా వార్డు నెంబర్లు 6, 7, 13, 14, 18, 22, 24, 26, 27, 29 ,30ల నుంచి ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలైనట్లు తెలిపారు. అలాగే వార్డు 9 వార్డు 15ల నుంచి రెండు నామినేషన్లు చొప్పున స్వీకరించినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, అభ్యర్థులు అవసరమైన పత్రాలతో నిర్ణీత తేదీల్లో నామినేషన్లు దాఖలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.



## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

హుజురాబాద్ జనవరి 28 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ లో జరుగుతున్న ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన కౌంటర్లను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు దాఖలైన నామినేషన్లు అలాగే నామినేషన్ల ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుంది అనే వివరాలను రిటర్నింగ్ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎలక్షన్ నామినేషన్ ప్రక్రియ - ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు**

**హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన**

జమ్మికుంట జనవరి 28 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల వేల ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అలాగే ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎలక్షన్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ తనిఖీల్లో నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లు, ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీల్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంటవెంటనే రోజువారీగా టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని , అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలు దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని వారి సందేహాలను నివృత్తి కోసం సహాయపడాలని క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, జమ్మికుంట ఎమ్మార్వో మరియు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

**కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్;**

సిరిసిల్ల; జనవరి 28 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభం,మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు.

ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి;

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల; జనవరి 28 (వాయిస్ టుడే) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శిక్షణ కార్యక్రమం.మున్సిపల్ ఎన్నికలలో అధికారులు విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికీ సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం



చేశారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, వీడియో రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. వీటికి సంబంధించిన అన్ని వివరాలతో సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నగదు సీజ్ చేసే సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని పేర్కొన్నారు. నగదు సీజ్ చేసిన సమాచారం ఐటీ అధికారులకు ఇవ్వాలని సూచించారు. సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియో గించిన వాహనాలు, కుర్చీలు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ప్రచార వాహనాలకు మున్సిపల్ కమిషనర్లు, లౌడ్ స్పీకర్లకు పోలీస్ ల నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సమీప ఎస్ హెచ్ ఓ ల నుంచి ఎన్ఓసీ తీసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డు సభ్యుడు రూ. లక్ష వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చుని వెల్లడించారు. జోనల్ ఆఫీసర్స్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వినియోగంలో ఉన్నాయా చూడాలని ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల రోజున అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. స్థానికేతరులు ఇక్కడ ఉండకుండా చూడాలని సూచించారు. పోలింగ్ రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది జోనల్ ఆఫీసర్స్ తో పాటు వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు అన్ని టీంలు నివేదికలను జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు పంపాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మృతి కేసులో ఇద్దరికి ఏడేళ్ల జైలు



ఖమ్మం న్యాయవిభాగం: ఎనిమిదేళ్ల బాలుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన కేసులో కల్లూరు మండలం శాంతినగర్‌కు చెందిన కంచపోగు పెద్ద సత్యం, కంచపోగు లక్ష్మయ్యకు 7 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు సెషన్స్ కోర్టు జడ్జి కె.ఉమాదేవి బుధవారం తీర్పు చెప్పారు. కల్లూరు మండలం శాంతినగర్ కాలనీలో కంచపోగు పెద్ద సత్యం(ఏ1) ఇంట్లో జరుగుతున్న పెళ్లి కోసం ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటు చేశారు. వీటి కోసం పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభం నుంచి లాగిన సర్వీస్ తీగను నిర్లక్ష్యంగా కిందకు వదిలేసి తన కుమారుడు రాణా హుస్సేన్(8) మృతికి కారకులైన పెద్ద సత్యం, నరేశ్, లక్ష్మయ్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతుడి తల్లి కొత్తపల్లి సుజాత కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారించిన న్యాయమూర్తి.. పై విధంగా తీర్పు చెప్పారు. ఏ2 కంచపోగు నరేశ్ మృతి చెందాడు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ జె.శరత్‌కుమార్‌రెడ్డి వాదించగా ఐఓ సీహెచ్ హనోక్, సీడీఓ జ్యోతిబసు, లైజన్ అధికారి కె.శ్రీకాంత్, ఎండీ ఆయూబ్ సహకరించారు. వీరిని సీపీ సునీల్‌దత్ అభినందించారు.

## వివాహేతర సంబంధం..

## అత్తతో కలిసి మేనమామను చంపిన మేనల్లుడు!

నల్గొండ: అత్తతో కలిసి మేనల్లుడు సొంత మేనమామను హత్య చేసిన ఘటన నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం సీత్యాతండాలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రమావత్ రవి (34) వేములపల్లి మండలంలోని సల్కునూరు పీఏసీఎస్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు మిర్యాలగూడ మండలం ఏడు కోట్లతండాకు చెందిన లక్ష్మితో 15 ఏళ్ల క్రితం పెళ్లైంది. వీరికి ఇద్దరు పిల్లలు.

రవి అక్క కుమారుడు గణేశ్‌తో భార్య లక్ష్మి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలియటంతో భర్త రవితో పాటు కుటుంబసభ్యులు ఇద్దరిని పలుమార్లు మందలించారు. అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ నెల 26న (సోమవారం) భార్యభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఆ తర్వాత రవి డ్యూటీకి వెళ్లిపోగా భార్య లక్ష్మి పెద్దకొడుకును ఇంట్లో వదిలి తల్లి ఇంటికి వెళ్లిపోయింది.

మరుసటి రోజు రాత్రి లక్ష్మి ఇంటికి వచ్చి భర్త రవితో గొడవ పడింది. మరో గదిలో ఉన్న అతడి తండ్రి లక్ష్మానాయక్.. ఇది తరచూ జరిగే గొడవే కదా అని నిద్రపోయాడు. తెల్లారి లేచి చూసేసరికి.. రవి నిద్ర లేవలేదు. తట్టి లేపే ప్రయత్నం చేస్తే.. తలపై గాయంతో రవి విగతజీవిగా పడి ఉన్నాడు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం రవి భార్యకు ఫోన్ చేస్తే అందుబాటులో లేకుండా పోయింది. అయితే ఆమె మిర్యాలగూడ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిసింది. మృతుడి భార్య లక్ష్మి.. మేనల్లుడు గణేశ్‌తో కలిసి ఈ హత్య చేసినట్లు తండ్రి లక్ష్మానాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఉపాధి హామీ కొత్త చట్టం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమిస్తాం

### మీనాక్షి నటరాజన్ స్పష్టీకరణ




మానుకోండూర్,జనవరి 28(వాయిస్ టుడే):పంజాబ్ రాష్ట్రంలో రైతు వ్యతిరేక చట్టాల మాదిరిగానే ఉపాధి హామీ పథకానికి సంబంధించిన కొత్త చట్టాన్ని వెనకకి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని ఆ పార్టీ వ్యవహారాల తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు.మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఉపాధి కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరోకోబోమని ఆమె హెచ్చరించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,పార్టీ అధినేతల మార్గదర్శకంలో దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. యూపీఏ ప్రభుత్వంలో సోనియా గాంధీ,మన్మోహన్ సింగ్ లు ఉపాధి హామీ చట్టం ద్వారా కార్మికులకు హక్కులు కల్పించిందని, దీని ద్వారా రైతులకు కనీస మద్దతు ధర మాదిరిగానే ఉపాధి కార్మికులకు పనుల దినాలు కల్పించిందని ఆమె చెప్పారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ పేరు మార్చడమే కాకుండా నిధులపై మోడీ కోత పెడుతున్నారని విమర్శించారు.

100రూపాయలకు 60 కేంద్రం ఇస్తే 40 మనమే పెట్టుకోవాలని ఆంక్షలు పెడుతూ రాష్ట్రంపై భారం మోపుతున్నారని ఆయన విమర్శించారు.మోడీ ధనవంతుణ్ణి ఇంకా ధనవంతుణ్ణి చేస్తున్నారని,అంబానీ, అదానీల కోసం మోడీ పని చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీద వాణ్ణి ఇంకా బీద వానిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పథకంలో మార్పు తేవాలని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసిన విజయాన్ని ఆయన గుర్తు చేశారు. పట్టణాలకు పల్లెలు పట్టు కొమ్మలని, గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచే విధంగా కేంద్రం వ్యవహరిస్తుందని ఆయన నిందించారు.పల్లెల్లో పనులు లేకుండా చేస్తే ఎట్లా అని ఆయన ప్రశ్నించారు.150 డాలర్లు ఉన్న క్రూడాయిల్ ధర 50 కి పడిపోతే పెట్రోల్ ధర తగ్గించకుండా కేంద్రం ప్రజలపై భారం మోపుతూ 90 లక్షల కోట్లు జేబులో వేసుకుందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీదల ప్రభుత్వమని,బీజేపీ డబ్బున్న వాళ్ళ ప్రభుత్వమని మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు.వారికి బిఆర్ఎస్ వాళ్లు తోడయ్యారని,ఇద్దరూ తోడు దొంగలని ఆయన విమర్శించారు. మోడీకి కొద్దిగా మంచి బుద్ధి ఇవ్వాలని సమ్మక్క సారలమ్మ దగ్గర మొక్కిరండని ఆయన ప్రజలను కోరారు.టీపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర చైర్మన్ జూలూరి ధనలక్ష్మి,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదగోని లక్ష్మీ నారాయణ గౌడ్,ఒగ్గు దామోదర్,మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్,బండారి రమేష్,ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మద్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి,నాంపల్లి తిరుపతి,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,కొత్తగట్టు చైర్మన్ కోరెం రాజిరెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,గోపు శ్రీనివాస్ రెడ్డి,మ్యాడ తిరుపతిరెడ్డి,బుర్ర శ్రీధర్,బండి మల్లేశం,రామిడి తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య,కోంద్ర సురేష్,కనకం అశోక్,తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్,ఇర్ఫాన్,కనకం కుమార్, పి.కనకయ్య,వేగోళం శ్రీనివాస్ గౌడ్, బి.మహేందర్, డి.శ్రీనివాస్, బి.సునిల్, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,గట్టు తిరుపతి,దుర్గం తిరుపతి,గొట్టె మధు,జనగామ రాజయ్య, కె.జంపయ్య,కె.శంకర్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# ఖనిలో మినీ మేడారం జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

గోదావరిఖని, జనవరి. 27 (వాయిస్ టుడే) : మేడారం కోయ పూజాలచే సమ్మక్క సారలమ్మ కు అభిషేకించి వడిబియ్యంతో మినీ మేడారం జాతర ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులు ఎటు చూసినా భక్తులతో కిటకిటలాడుతూ గోదావరిఖని మినీ మేడారం గోదావరిఖని సమీపాన గోదావరి నది ఒడ్డున 18వ జాతర జరుపుకుంటున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు. కానీ విని ఎరుగని రీతిలో మేడారం జాతరను మరిపించే రీతిలో ఏర్పాటు చేసి భక్తుల రాకకై స్వాగతిస్తుంది ఈ 18వ జాతరకు ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన 17 జాతరలు 1992 నుండి ఫెర్రీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాటయింది ఆనాటి నుండి రోజురోజుకు బలపరుస్తూ భక్తుల రద్దీ పెరుగుతూ గద్దెల నిర్మాణంలో మార్పులు చేర్పులు జరుగుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రతి రెండేళ్లకు ఒకసారి కొనసాగిస్తూనే వస్తుంది ఇటీవల గోదావరి నీరు బ్యాక్ వాటర్ పూర్తి స్థాయిలో నిండి ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలన్నీ మునిగిపోయి వంపు ప్రాంతాల గురి కావడంతో ఈ శాశ్వత నూతన నిర్మాణ పనులను చేపట్టాలని ఆ సమవ్వసారుల తల్లులు మా రామగుండం నియోజకవర్గం



రాజన్న మన అందరి ప్రియతమ నేత ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రోత్సహించి ఒక్కసారి గద్దెల నిర్మాణం పనులు చూసి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా నాకు భక్తుల సౌకర్యాలు కల్పించండి అని సూచించిన ప్రకారంగా వెంటనే నాకు మక్కాన్ సింగ్ స్పందించి సింగరేణి యాజమాన్యంతో నాలుగున్నర కోట్లు ఎన్టిపిసి కార్పొరేషన్ తో మొదలకోట్లు తను స్వయంగా కోటి రూపాయలు ఖర్చు చేసి ఆ తల్లి ని 17 సార్లు కొలిచిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొని మూడున్నర మాసాలు జాతర కమిటీతో సంబంధిత పరిశ్రమల యాజమాన్తో చర్చించి అవిరామ కృషిచేస్తూ 24 గంటలు తాను నిద్రపోకుండా తన అనుచరులను కూడా నిద్రపోనివ్వకుండా సంబంధిత సమస్యలను అలసిపోకుండా పనులు చేయించి ఈనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలలోని గోదావరినది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంలో వెల్లి విరిసిందని చెప్పుకోవడం హర్షినియం.

## మున్సిపల్ టికెటు ఇవ్వలేదని ఒకరి ఆత్మహత్యాయత్నం




నర్సంపేట గ్రామీణం: పురపాలక ఎన్నికల్లో తమకు వార్డు కౌన్సిలర్ టికెటు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకుడు తన కుటుంబంతో కలిసి ధర్నా చేపట్టారు. పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన నర్సంపేటలో చోటు చేసుకుంది. నర్సంపేట పురపాలక పరిధిలోని 16వ వార్డు ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయింది. ఆ వార్డు నుంచి కాంగ్రెస్ నాయకుడు కొర్ర క్రాంతి కుమార్ టికెటు ఆశించారు. టికెట్ మరొకరికి ఇస్తున్నట్లు తెలియడంతో బుధవారం క్రాంతి కుమార్ తన సోదరుడు శోభన్, బాబాయి కొర్ర రవీందర్, కుటుంబ సభ్యులు నర్సంపేటలోని రహదారిపై బైఠాయించారు. 9 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నామని, కొన్నిరోజుల క్రితం పార్టీలో చేరిన వ్యక్తికి టికెటు ఇవ్వడం అన్యాయమని వాపోయారు. ఈక్రమంలో తనవెంట తెచ్చుకున్న పురుగు మందు తాగాడు. సీఐ శ్రీనివాస్ ఆటోలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ టికెట్ ఆశావహులతో మంత్రుల ముఖాముఖి సమావేశం





కరీంనగర్,జనవరి28(వాయిస్ టుడే): కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన డిసిసి కార్యాలయం (ఇందిరా గార్డెన్స్)లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్ సి సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రతి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇప్పటికే పలుమార్లు సర్వే చేయించడం జరిగింది.కార్యకర్తలు అందరిని సమన్వయం చేయాలనే ధోరణితో ముందుకు వెళ్తున్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యానికి అధికార దుర్వినియోగానికి పాల్పడింది.జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గాని నాకు గాని అల్లూరి లక్ష్మణ్ కుమార్ గాని ఉన్నది ఒకటే ఇంట్రెస్ట్ అది కేవలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయడమే అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సోనియా గాంధీ కోరిక తెలంగాణ ప్రజల అభీష్టం నెరవేర్చిన జిల్లా కరీంనగర్ జిల్లా అని,70 శాతం మంది కార్యకర్తలను మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించుకోవడం జరిగింది.మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత కష్టపడ్డ ప్రతి కార్యకర్తను నామినేటెడ్ పదవుల్లో నియమించి వారికి న్యాయం చేసే విధంగా జిల్లా నాయకత్వం కృషి చేయాలి అన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నాం.ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపిక కు 66 సీట్ల లో సర్వే జరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలన పై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. చొప్పదండి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థులను సమన్వయం చేయడానికి విచ్చేసిన మంత్రులకు జిల్లా ముఖ్య నేతలకు ఎన్నో ఇండ్ల నుంచి ఎత్తిన జెండా దించకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు.రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల రెక్కల కష్టంతో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో ఏ ప్రభుత్వం ఏ పార్టీ చేయని విధంగా ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసినప్పటికీ అభివృద్ధి కానీ సంక్షేమంలో కానీ తెలంగాణ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి అండగా ఉండాలని మన ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నారు.ఏడు ఎనిమిది లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రెండు లక్షల లోపు రుణమాఫీ చేసింది కేవలం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే.గత ప్రభుత్వం కంటే రైతులకు రైతు భరోసా ఇచ్చి రైతులకు అండగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారు కానీ మన ప్రభుత్వం సన్న వడ్లు వేసిన రైతులను ఆదుకోవాలని ఐదు వందల రూపాయల బోనస్ ఇచ్చి వారికి అండగా ఉంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.200 లోపు యూనిట్ల కరెంటు వినియోగించుకునే ప్రతి పేదోడికి ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న ఈ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేస్తూ కార్యకర్తలు కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా గెలవదో చూద్దాం.కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలి.టికెట్ వచ్చిన వారికి ఆనందంగా ఉన్నప్పటికీ టికెట్ రానివారు ఆందోళన చెందుతారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కాంగ్రెస్ పార్టీ జెండా తప్ప ఈర్ష్య ద్వేషాలు ఉండకూడదు.కరీంనగర్ లో హేమాహేమీలు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.అన్ని వర్గాలుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ జిల్లాపై పూర్తి అవగాహన కలిగిన వారు ఉన్నారు.ఎంత అసంతృప్తి అసమ్మతి ఉన్నప్పటికీ మనం మలుచుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టాన్ని గుర్తిస్తాము టికెట్ ఎవరికీ ఇచ్చినప్పటికీ కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి టికెట్లు కేటాయింపులో ఎవరి ప్రమేయం ఉండదు సర్వే ఆధారంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థుల ఎంపికను చేపడుతుంది సర్పంచ్ స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ డెబ్బై శాతం సీట్లను గెలుచుకోవడం జరిగింది అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పాలనను ప్రతిపక్షాలకు చూపించాలి.కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలంతా సమిష్టిగా పని చేయాలి అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ

### పార్టీ మేనిఫెస్టోను వివరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీఆర్పీ ఇంచార్జి మాదం రజినీ కుమార్,మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ అఖిల్ పాషా



కరీంనగర్,జనవరి28(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి స్థాయిలో పోటీ చేయనున్నట్లు పార్టీ కరీంనగర్ జిల్లా ఇంచార్జి మాదం రజినీ కుమార్ స్పష్టం చేశారు.ఈ మేరకు కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజలను పాలన రంగానికి దగ్గర చేసి వారు కట్టే ప్రతి పన్ను లెక్కను వారికి వివరించే విధంగా జవాబుదారీ పాలన అందివ్వడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే, అవినీతిరహిత పాలన దిశగా స్పష్టమైన కార్యాచరణతో మేనిఫెస్టో సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీల్లో ప్రజల భాగస్వామ్యంతో పాలన సాగించే విధానాన్ని అమలు చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఇప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీలు మున్సిపల్ పాలనను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని విమర్శించిన ఆయన,ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు వస్తోందన్నారు.ప్రతి వార్డు,ప్రతి మున్సిపాలిటీలో బలమైన అభ్యర్థులను బరిలోకి దించి ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం, మెరుగైన పట్టణ పాలన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని మాదం రజినీ కుమార్ పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్‌లో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అబ్జర్వర్ అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ వాజిత్, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్ బిన్ అలీ,పార్టీ నాయకులు చిగుర్ల మోహన్, శేఖర్,భోగ భాస్కర్, జడగల శ్రీనివాస్, అంకుషావలి, ఇశ్రత్ శావాలి, సాధేఖ బాను,నేహా అఫ్రీన్, జాహెర ఉన్నిసా బేగం, చిత్ర, అస్మా బేగం, విమల, రఫీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ అలీజ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముల్కనూర్ మోడల్ స్కూల్లో 6వ తరగతి అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

చిగురుమామిడి, జనవరి 28 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలోని ముల్కనూర్ తెలంగాణ ఆదర్శ మోడల్ స్కూల్‌లో 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి హర్జిత్ కౌర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మండల పరిధిలో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతిలో ప్రవేశం పొందేందుకు అర్హులని, అదేవిధంగా 7వ, 8వ, 9వ మరియు 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.

### జనవరి 28 నుంచి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ

ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తులు 28.01.2026 నుంచి 28.02.2026 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు జనవరి 28, 29, 30 తేదీలలో తమ స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పాఠశాలను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

దరఖాస్తు ఫీజు వివరాలు...

ఆన్లైన్ దరఖాస్తు ఫీజుగా

విద్యార్థులకు 200

SC, ST, BC, PWD eT]jáTT EWS విద్యార్థులకు 125

నిర్ధారించగా, పై తేదీలలో పాఠశాలలో నేరుగా సంప్రదిస్తే ఆన్లైన్ అప్లికేషన్‌ను ఉచితంగా చేయించి ఇస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

### ఏప్రిల్‌లో ప్రవేశ పరీక్ష

ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు 09.04.2026 నుంచి డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉండగా, ప్రవేశ పరీక్షను 19.04.2026 (ఆదివారం) నిర్వహించనున్నట్లు తెలిపారు.

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్.. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు http://tgms.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ సూచించారు.

## మున్సిపల్ టికెటు ఇవ్వలేదని ఒకరి ఆత్మహత్యాయత్నం

### రహదారిపై భైఠాయించిన క్రాంతి కుమార్, కుటుంబ సభ్యులు

నర్సంపేట గ్రామీణం: పురపాలక ఎన్నికల్లో తమకు వార్డు కౌన్సిలర్ టికెటు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకుడు తన కుటుంబంతో కలిసి ధర్నా చేపట్టారు. పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన నర్సంపేటలో చోటు చేసుకుంది. నర్సంపేట పురపాలక పరిధిలోని 16వ వార్డు ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయింది. ఆ వార్డు నుంచి కాంగ్రెస్ నాయకుడు కొర్ర క్రాంతి కుమార్ టికెటు ఆశించారు. టికెట్ మరొకరికి ఇస్తున్నట్లు తెలియడంతో బుధవారం క్రాంతి కుమార్ తన సోదరుడు శోభన్, బాబాయి కొర్ర రవీందర్, కుటుంబ సభ్యులు నర్సంపేటలోని రహదారిపై భైఠాయించారు. 9 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నామని, కొన్నిరోజుల క్రితం పార్టీలో చేరిన వ్యక్తికి టికెటు ఇవ్వడం అన్యాయమని వాపోయారు. ఈక్రమంలో తనవెంట తెచ్చుకున్న పురుగు మందు తాగాడు. సీఐ శ్రీనివాస్ ఆటోలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



## నగర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

### మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్,జనవరి28(వాయిస్ టుడే): నగరంలోని ఐదవ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఈ నెల 11 వ తేదీన జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదె రూప- శ్రీనివాస్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు.పార్టీ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ లతోపాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు.మొదటగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వారు అనంతరం డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, రాబోవు రోజుల్లో నగరాన్ని అభివృద్ధి చేసేది కూడా బిఆర్ఎస్ పార్టీయే అన్నారు.ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి రెండు రూపాయల కూడా తీసుకురాలేదని విమర్శించారు.ఈ ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో దుర్శేడ్,గోపాలపూర్,బొమ్మకల్ ఈ ఐదు ఆరు ఏడు డివిజన్లకు సంబంధించి మెజార్టీ ఇచ్చారని,ప్రస్తుత ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐదవ డివిజన్ పార్టీ అభ్యర్థి గాదే రూప- శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్,మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, కరీంనగర్ రూరల్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,డివిజన్ నాయకులు సుంకిశాల సంపత్ రావు,మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, నాయకులు వెంగల్ దాస్ శ్రీనివాస్, తోట కిరణ్,కాల్వ అశోక్,గోనె నరసయ్య, శ్రీకాంత్,కిరణ్ కుమార్, ఈశ్వర్,లచ్చన్న, సందీప్,అజయ్ గౌడ్,సాయి,కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## గెలుపు గుర్రాలకే టికెట్లు

### మంత్రి జూపల్లి కృష్ణారావు..!



పెద్దపల్లి జిల్లా: జనవరి. 28 (వాయిస్ టుడే) గోదావరిఖని: కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు కృషి చేయాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం రామగుండంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రామగుండం కోల్ బెల్ట్ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రతి ఓటరుకు వివరించాలని సూచించారు.

ఇప్పుడు జరగబోయే 60 డివిజన్లలో గెలుపుకు ఐఖ్యంగా కృషి చేయాలి. క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పని చేయాలి. ప్రజల మద్దతు, ప్రజల వెన్నంటి ఉన్న గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం టికెట్లు ఇస్తుంది. టికెట్ రాని ఆశావహులు నిరాశ నిస్పృహలకు లోను కావద్దు. ఓపిక, సహనం అవసరం. కాంగ్రెస్ పార్టీ మీ సేవలను గుర్తించి తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పిస్తుంది. పార్టీ, నిత్యం ప్రజల వెంట ఉన్నవారిని పదవులే వెతుక్కుంటూ వస్తాయి. పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారికి సరైన అవకాశాలు కల్పిస్తాం. వ్యక్తిగతంగా పార్టీకి ఎవరిపై కోపం ఉండదు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రిపోర్ట్ ఆధారంగా పార్టీ బీ ఫారాలు ఇస్తుంది. టికెట్ రాని వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి. పత్రికలు, సోషల్ మీడియా యూట్యూబ్ ల్లో ప్రభుత్వంపై అసత్య కథనాలు, పోస్ట్ లను తిప్పికొడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. రామగుండం పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని మంత్రి జూపల్లి ఈ సందర్భంగా చెప్పారు.



## బిజెపిలో భారీ చేరికలు.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

పెద్దపల్లి జిల్లా: జనవరి 28 (వాయిస్ టుడే) గోదావరిఖని: భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,సోమారపు లావాణ్య ఆధ్వర్యంలో భారీ చేరికలు. కాసం వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్ ఇంచార్జ్, రాజమౌళి గౌడ్,భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జ్, కర్రి సంజీవరెడ్డి,భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, మెరుగు హనుమంతు గౌడ్, మున్సిపల్ ఎలక్షన్ కన్వీనర్, కాశీపేట శివాజీ, మున్సిపల్ ఎలక్షన్ కో- కన్వీనర్, కోమలా మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి పార్టీలో చేరిన వాళ్ళు వివరాలు ముప్పిడి సత్యప్రసాద్,మాజీ డిప్యూటీ మేయర్ దాసరి విజయ, రఘు -48 డివిజన్ దామెర రాజేశం -46 డివిజన్ ధర్మాజీ లక్ష్మణ్ - 2 డివిజన్ పాశం రాజకుమార్ - 57 డివిజన్ వివిధ డివిజన్లో నుండి 100 మంది బిజెపి పార్టీలో చేరుతున్నట్టు సోమవారం లావణ్య తెలియజేశారు.